

100 వ
నవలకు చేరువవుతున్న
మాస్టర్ రైటర్

# సూర్యదేవర రామ్మోహనరావు



# అహో! విక్రమార్క

జ్యోతిష్యం పై మొట్టమొదటి తెలుగు నవల

మాస్టర్ రైటర్

# సూర్యదేవర రామ్మోహనరావు

# అహో! విక్రమార్క

పూర్వజన్మ, పుర్జన్మ, ప్రస్తుత జన్మలపై
వెలువడిన తొలి తెలుగు నవల

మధుప్రియ పబ్లికేషన్స్
మాచవరం • విజయవాడ - 520 004

# AHO! VIKRAMARKA

(Serialised in 'Swathi' Weekly)

By :

SURYADEVARA RAM MOHANA RAO

Published by :

MADHU PRIYA PUBLICATIONS

Machavaram, Vijayawada - 520 004

Edition :

2009

Price :

Rs. 140-00

Cover Design :

N.V. RAMANA

Printers :

SRI CHAITANYA OFFSET PRINTERS

Vijayawada - 2

# అక్షరార్చనం



అమ్మంటే అంతులేని మమ కారానికి రూపం, ఉగ్గుపాల నుంచి ఆత్మీయ స్పర్శతో లాలనచేసి, పంచ ప్రాణాల్ని తనలోంచి తీసి పిల్లల ఎదుగుదలకు పునాదిని చేసి, మూలమై నిలిచే సాక్షాత్తూ భగవత్ స్వరూపమే అమ్మ.

నా చిన్ని చిన్ని అడుగుల ప్రాయం నుంచి నన్ను లాలించి, ప్రేమించి, తపించి, నాకోసం పడరాని, పడలేని కష్టాలను పడి, పెంచి నన్నింతవాణ్ణి చేసి, జూన్ 14, 1997నాడు దివంగతురాలైన మా అమ్మ కీ॥శే॥ శ్రీమతి సూర్యదేవర వెంకటనర్సమ్మగారికి కన్నీటితో నేను చేస్తున్న అక్షరార్చనం యిది. ఈ ప్రపంచంలో మూడింటికి ప్రత్యామ్నాయం లేదు.

ఒకరు : మాతృమూర్తి

రెండు : మాతృభాష

మూడు : మాతృదేశం

ప్రత్యామ్నాయం లేని మూడింటిలో ఎప్పటికీ పూడ్చుకోలేని, పొందలేని మాతృమూర్తిని పోగొట్టుకొని, తీవ్రమైన నిరాసక్తతో, నిర్లిప్తతతో కూరుకుపోయి, ఏమీ చేయలేని శూన్యస్థితికి చేరుకున్న నన్ను ఓదార్చిన నా బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు జీవితాంతం రుణపడి వుంటాను. వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

అశ్రునయనాలతో ఈ 'అహో! విక్రమార్క' ని మా అమ్మకే అంకితం చేసుకుంటున్న-

మీ

**సూర్యదేవర రామ్‌మోహన్‌రావు**

# కృతజ్ఞతలు

ఈ నవల రాయటానికి నన్నెంతగానో ప్రోత్సహించిన పూజ్యులు, గౌరవనీయులు శ్రీ వేమూరి బలరాంగార్కి నా హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనాలు తెలుపుకొంటున్నాను.

దేశం మొత్తం మీదే ప్రాంతీయ భాషల్లో అత్యధిక సర్క్యులేషన్‌తో అసంఖ్యాక పాఠకాదరణ పొందుతున్న మూడు పత్రికల్లో ఒకటయిన స్వాతి సపరివారపత్రికలో ఈ నవల సీరియల్‌గా రావటం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. వేదిక పెద్దది, ప్రతిష్టాత్మకమైనది అయినప్పుడే ఆ వేదిక ఎక్కిన వారికి అత్యున్నత స్థాయిలో గౌరవాభివందనాలు లభిస్తాయి.

గతంలో నేను రాసిన 42 నవలలకి ఎంతటి ఆదరణ, అభిమానం, విజయం లభించాయో అంతటి ఆదరాభిమానాలు ఈ ఒక్క నవలకే లభించటం నాకెంతో ఆనందాన్ని, ఆత్మ సంతృప్తిని కలిగించింది.

ఈ నవలా రచనలో నాకు ఎంతో తోడ్పాటు నందించిన ఆధ్యాత్మిక గురువులకు, సాధుపుంగవులకు, యోగ పాఠాల ద్వారా నాలో అపరిమితమైన ఉత్సాహాన్ని ప్రోది చేసిన శ్రీ శ్రీ పరమహంస యోగానంద గురువులకు- Vaithiswaran Koil-Sri Siva Swamy, Sri Sundara Swamy కోడిమెట్‌కి, శివసముద్రానికి చెందిన నాడీ జ్యోతిష్యులకు, డాక్టర్ చిరుమామిళ్ళ రంగారావుగార్లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

వినమ్రతతో,

మీ

**సూర్యదేవర రామ్‌మోహన్‌రావు**

# పూర్వరంగం

విశ్వాత్మలోంచి... పుట్టినదే పరమాత్మ...

పరమాత్మలోంచి.... పుట్టినదే మానవాత్మ...

మానవాత్మలోంచి... పుట్టినదే జీవాత్మ....

జీవాత్మలోంచి తిరిగి పుట్టేది జీవాత్మే....

విశ్వగోళం చివరన సూర్యునికన్నా కాంతితో వెలిగే అద్భుతజ్యోతే "ఆత్మ"

* * * * *

నా ప్రాణాన్ని తిరిగి పొందాలనే నేను విడుస్తున్నాను- అని ఉద్ఘాటించాడు క్రీస్తు.

దాన్ని నా నుంచి ఎవ్వరూ తియ్యలేరు. నేనే దాన్ని విడుస్తున్నాను. దాన్ని అలా విడిచే శక్తి, తిరిగి పొందే శక్తి నాకున్నాయి- అని క్రీస్తు ప్రవచించిన మాటల వెనక మర్మమేమిటి?

పునర్జన్మ వుందనేగా?

నిజంగా పునర్జన్మలు నిజమేనా?

ఆత్మ అంటే ఏమిటి?

మరణంతో మనిషి జీవితం అంతం కాదనే వాదన నిజమేనా?

ఎవరు- ఎక్కడ నుంచి- ఎందుకు పుడుతున్నారు?

ఎందుకు గిడుతున్నారు?

సృష్టి చక్రం వెనుక దాగిన భారతీయ సిద్ధాంతాలేమిటి? క్రీస్తు మతస్థుల నమ్మకాలేమిటి? హిందూ ఫిలాసఫీ చెప్తున్నదేమిటి?

నమ్మేవన్నీ- నమ్మదగినవన్నీ సత్యాలు, నమ్మనివన్నీ నమ్మదగనివన్నీ మూఢనమ్మకాలవుతాయా?

'కర్మణ్యేవాధికారస్తే- మాఫలేషు కదాచన' అన్న దేవవాక్యంలోని నిజమెంత?

ఆ నిజనిజాల్ని విశ్లేషించిన ఆధ్యాత్మికవాదుల మాటల్లోనే నిజమెంత? అవన్నీ నమ్ముకున్న వ్యవస్థలో వున్న మనకు అన్నీ సందేహాలే!

గత జన్మలో ఎవరం?

ఈ జన్మలో ఎవరం?

వచ్చే జన్మలో ఎవరిమవుతాం?

అసలు మనుషులకు పునర్జన్మలున్నాయా?

ఉంటే ఏ రూపంలో....?

ఇలా ఎన్నో ప్రశ్నలు- జవాబులు లేని ప్రశ్నలు!

ఆత్మ అంటే ఏమిటి?

దానికి చావులేదని ఋషులు చెపుతున్నారు. మనుషులు చనిపోయాక కళేబరంలోంచి ఆత్మ బయటకెళ్ళిపోతుంది.

అప్పుడా ఆత్మ ఎక్కడికి వెళుతుంది?

ఆత్మకు, మనిషికీ వున్న సంబంధం ఏమిటి? గత జన్మలోని ఆత్మలే ప్రస్తుత జన్మలోని మనిషిని నిర్దేశిస్తాయా? ప్రస్తుత జన్మలోని మనిషి ఆలోచనలు, ప్రవర్తన, నడవడిక మీద ఆత్మల ప్రభావం వుందనే విషయంలో నిజమెంత?

ఈ ప్రశ్నలకు జవాబుల కోసం ఎన్నో పుస్తకాల్ని రిఫర్ చేయడమే కాదు- కొంతమంది ఆధ్యాత్మికవాదులతో చర్చించడం జరిగింది.

పునర్జన్మల గురించి నాడీశాస్త్రం ద్వారా కొంతవరకు తెలియవచ్చుని కొందరు చెప్పగా, తమిళనాడులోని వైదీశ్వరన్ కోయిల్ అనే గ్రామానికి వెళ్లడం జరిగింది. ఆ గ్రామం మద్రాసుకు 250 కిలోమీటర్ల దూరంలో తంజావూరు జిల్లాలో చిదంబరానికి పాతికమైళ్ళ దూరంలో వుంది.

మనిషి బొటనవేలి ముద్రల ద్వారా భూత, భవిష్యత్, నాడీజ్యోతిష్యం ద్వారా అక్కడ చెప్పడం జరుగుతుంది.

ఈ నాడీశాస్త్రంలో ప్రఖ్యాతులైన శ్రీ శివస్వామిగారిని కలవడం జరిగింది. ఈ నవలకి అవసరమైన వివరాలు వైదీశ్వరన్ కోయిల్ గ్రామములో

దొరకవచ్చని నాకు నమ్మకం కుదిరింది. ఆ నమ్మకం కారణంగానే శ్రీ బక్కియమ్ లాడ్జిలో మూడు రోజులుండిపోయి అవసరమైన వివరాల్ని సేకరించుకున్నాను.

నా గురించి, నా పూర్వుల గురించి శ్రీ శివస్వామిగారి నుంచి చాలా వివరాలు తెలుసుకున్నాను.

నా కుడి బొటనవేలి ముద్రల్ని పరిశీలించి రహస్య తాళపత్ర గ్రంథాల్ని విశ్లేషించి వారు కొన్ని విషయాలు చెప్పారు. ఆ విషయాలు చాలావరకు నా పట్ల నిజమే అయ్యాయి. వీటిని ఆధారంగా తీసుకుని సృష్టించిన పాత్రే విశ్వాత్మ.

ఈ నవలలో విశ్వాత్మ పాత్రే ప్రధానమైనది. భౌతికవాదానికి–ఆధ్యాత్మికవాదానికి మధ్యనున్న పాత్రే విశ్వాత్మ.

ఉపనిషత్తుల్లో నాచికేతుడనే ఋషి యోగశక్తితో శరీరాన్ని వదిలి యమలోకానికి చేరతాడు.

అక్కడ జీవులకు జన్మ, మృత్యువులకు అధికారి అయిన యమ ధర్మరాజుతో మృత్యురహస్యం గురించి ప్రశ్నిస్తాడు. అతి ప్రాచీనమైన ఉపనిషత్తుల్లో యమ–నాచికేతుల సంవాదంలో పునర్జన్మ గురించి ఎన్నో రహస్యాలు తెలుపబడ్డాయి.

We are not were may flies that are born in the morning to die at night. We have a past to look back to, and a future to look forward to and it may be that some of the riddles of the future, find their solution in the wisdom of the past.

అని జర్మన్ పండితుడు మేక్స్‌ముల్లర్ చెప్పారు. ఆత్మ ఛేదింపబడదు. దహింపబడదు, ఆడబడదు, ఎండదు, తడవదు, సర్వమయమైనది, నిశ్చలమైనది. అచలమైందని చెపుతున్న భగవద్గీత సారాంశం కూడా యిదే!

ప్రపంచ ప్రఖ్యాత హాలీవుడ్ నటుడు సిల్వెస్టర్ స్టాలోన్‌లాంటి నటుడు సయితం పునర్జన్మ సిద్ధాంతాన్ని నమ్మి, ప్రస్తుతం తన పూర్వజన్మల రహస్యం గురించి పరిశోధనలు చేయిస్తున్నాడనే వార్త మనకు ఆశ్చర్యం కలిగించక మానదు.

అలాగే స్వామి వివేకానంద, మహాత్మాగాంధీ, విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, రాజాజీ, వినోబాభావే- తదితర మహానుభావులందరూ పునర్జన్మల్ని విశ్వసించినవారే!

గత జన్మలో వారెవరో వారికి తెలుసని, మరణం తరువాత పుట్టుక రహస్యం కూడా వారికి తెలుసని వారితో అతిదగ్గరగా మెలిగినవారు ప్రపంచానికి తెలియజేయడం కూడా జరిగింది.

సృష్టిలో ఏ మనిషికైనా ఏడు జన్మలుంటాయని, అనాదిగా వస్తున్న వాదన, నమ్మకమే ఈ సీరియల్‌కి ప్రేరణ.

రష్యాలో కిర్లియన్ ఫోటోగ్రఫీ ద్వారా ఆత్మను ఫోటోలు తీసి విశ్లేషిస్తున్నారు.

ఈ పరిశోధనలు ఎప్పటికి ఒక కొలిక్కి వస్తాయో ఎవరూ ఇంకా నిర్దుష్టంగా చెప్పలేకపోతున్నారు.

ఈ నవలలో ఆత్మ, ఆత్మ స్వభావం, ఆత్మస్వరూపం గురించి నా పరిశీలన మేరకు చర్చించడం జరిగింది. పూర్వజన్మ, పునర్జన్మల గురించి నా పరిశీలనా పరిధి పరిమితమైనదేనని ముందే విన్నవించుకుంటున్నాను.

పూర్వజన్మలకు, పునర్జన్మలకు, కలలకు దగ్గర సంబంధం వుందనేది వాస్తవం.

కలగనేవాడి అవచేతనాపరమైన ఆలోచన అతని స్వప్న వస్తువును రూపొందిస్తుంది. మెలుకువలో ఆ సంయోజక ఆలోచన ఉపసంహారమైనప్పుడు ఆ స్వప్నమూ, దాని మూలకాలూ కూడా లయమయిపోతాయి. మనిషి కళ్ళు మూసుకొని ఒక స్వప్న జగత్తును సృష్టించుకుంటాడు. మేలుకోగానే అప్రయత్నంగానే దాన్ని కరిగించేస్తాడు. ఇందులో అతను దేవుని మౌలికా ధర్మాన్ని అనుసరిస్తాడు.

అదేవిధంగా అతను విశ్వచైతన్య జాగృతి పొందినప్పుడు బ్రహ్మాండ స్వరూపమైన విశ్వభ్రాంతిని కూడా అప్రయత్నంగానే కరిగించేస్తాడు.

అలా కరిగించక ఆ స్వాప్నిక జగత్తును మెలకువలోనూ గుర్తుంచుకో గలిగితే ఏమవుతుంది? అదే పూర్వజన్మ అయినట్లా?

మనిషికి తెలీని మూలకంగాని, శక్తిగాని- ఏదో అది- దానికి ఏ పేరు పెట్టినా, అదే మనిషి ప్రవర్తనను నిర్దేశిస్తుందన్నది ముమ్మాటికి నిజం.

దీనినే ప్రపంచ ప్రఖ్యాత మనో వైజ్ఞానిక శాస్త్రవేత్త ఫ్రాయిడ్ అంతః చేతన మంటాడు. ఈ అంతః చేతనమే మనిషిని నడిపిస్తుంది. ఇది గత జీవితాల తాలూకు అనుభవాల మిశ్రిత మానసిక స్థితి.

కారణం తెలియనంత మాత్రాన దానికి కారణం లేదనుకోవడం అవివేకం అన్న చార్‌కోట్ మాటలే ఫ్రాయిడ్ పరిశోధనలకు ప్రేరణ అయ్యాయి.

పారాసైకాలజీ అభివృద్ధి చెందక, మనిషి కనే కలల్ని, అతి సున్నితమైన పరికరాలద్వారా రికార్డ్ చేయగలిగే స్థాయికి నేటి సైన్స్ అభివృద్ధి చెందింది. కలలకీ కారణాలుంటాయని, ఆధారాలుంటాయని అమెరికన్ శాస్త్రవేత్తలు తొలిసారి ప్రపంచానికి తెలియజేసినప్పుడు ప్రపంచ ప్రజ నివ్వెరపోయింది. ఆత్మల్ని ఫోటో తీయవచ్చని రష్యన్ శాస్త్రజ్ఞులు రుజువు చేసినప్పుడు అదే ప్రజ దిగ్భ్రాంతికి లోనైంది.

కర్మఫలాలు, జన్మఫలాలూ ఎలా వుంటాయో అలాగే జన్మిస్తారని ఆర్యుల లోకోక్తి.

భరతుడు పునర్జన్మ పొంది జింకపిల్లగా పుడతాడు. ఆ తరువాత తిరిగి పునర్జన్మ పొంది జడ భరతుడుగా పుడతాడు. అక్కడితో భరతుడి ఆత్మ ఏడు జన్మల్ని పూర్తి చేసుకుందా? మొదట భరతుడుగా పుట్టిన జన్మ ఎన్నవది? జడ భరతుడి జన్మ ఎన్నవది?

సమాధానాలు లేని ప్రశ్నలివి.

పరిశోధనలు ఇంకా కొనసాగుతుండగానే ఫలితాలు ఇంకా పూర్తిగా వెలువడక ముందే ఇలాంటి విషయాన్ని ఈ నవలకి ప్రేరణగా తీసుకోవడం ఒక రకంగా సాహసమే. అయినా మొనాటనీ నుంచి బయటపడాలనే తపనతోనో, వ్యక్తిగతంగా పూర్వజన్మ- పునర్జన్మల పట్ల వున్న జిజ్ఞాసతోనో ఈ నవల రాయడం జరిగింది. మనస్తత్వ శాస్త్రం ద్వారా యోగులు వెల్లడించిన శాస్త్ర నియమాల చెల్లుబడిని గురించి భౌతికశాస్త్రం దాని పద్ధతిలో అది రూఢి చేస్తూ సాగిపోతోంది.

మానవుడికి దూరదర్శన శక్తులున్నాయని ప్రఖ్యాత మనోవిజ్ఞాన శాస్త్రవేత్త డా॥గిసేప్ కాలిగారస్ సోదాహరణంగా రుజువు చేయడం జరిగింది. వీటి నేపథ్యంలో ఎంతగానో శ్రమించి, శోధించి రాసిన ఈ నవల మీ ప్రశంసల్ని అందుకుంటుందని ఆశిస్తున్నాను.

ప్రియమైన పాఠక దేవుళ్ళకు వినమ్రతతో, కృతజ్ఞతాభివందనాలు అర్పించుకుంటూన్న

మీ

**సూర్యదేవర రామ్‌మోహన్‌రావు**

# అహో! విక్రమార్క

నజాయతే మ్రియతే వా కదా చి
న్నాయం భూత్వా భవితా వాన భూయః
అజోనిత్య శ్శాశ్వతోయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే...

ప్రాణుల శరీరంలోని ఆత్మ నిత్యమైనది. సత్యమైనది. అనాదియైనది. అలాగే ఆత్మకు జనించుట, మరణించుట అనునవి కూడా లేవు.

ఆత్మకు చాంచల్యము లేదు. భౌతికమైన శరీరము మాసిపోయి మట్టిలో కలిసినా, ఆత్మకు చావు లేదు.

వాసాంసి జీర్ణాని యధా విహాయ
నవాని గృహ్ణాతి నరోపరాణి
తధా శరీరాణి నిహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ

మానవుడు మాసిన బట్టలను మార్చివేసి కొత్తవానిని ధరించినట్లుగా, ఆత్మలు జీర్ణించిపోయిన దేహమును వదిలి కొత్తదైన శరీరమును ధరించును.

–భగవద్గీత

*    *    *    *    *

జనన మరణాల్లా పునర్జన్మ కూడా తిరుగులేని ఆధ్యాత్మిక సత్యం అని భారతీయ సంస్కృతి నమ్ముతోంది. పునర్జన్మ అరుదైన ఒక శాస్త్రీయ సంఘటన అని విదేశీ శాస్త్రజ్ఞుల నమ్మకం.

జనన, మరణాల వలయం నుండి కొంతమంది యోగులు, తపో సాధకులు బయటపడి ముక్తి పొందినట్లుగా, పునర్జన్మ సాధించినట్టుగా భారతీయ ప్రాచీన గ్రంథాలు చెపుతున్నాయి.

ఆది శంకరాచార్యుల– "పునరపి జననం, పునరపి మరణం, పునరపి జననీ, జఠరేశయనం" అని పునర్జన్మ తత్వాన్ని విశదీకరిస్తే, భగవద్గీతలో శ్రీకృష్ణుడు "ధృవం జన్మ మృతస్యచ" అని ఆర్యవాక్కుకి సూత్రీకరణ చేయడం జరిగింది.

మృత్యువు తర్వాత కూడా ఆత్మ జీవించి వుంటుందని, ఈ మానవ దేహాన్ని వదిలి మరో శరీరాన్ని ఆశ్రయిస్తుందని ఋషులు చెప్తున్నారు.

* * * * *

ఒక సనాతన కుటుంబంలో ఒక కన్య జన్మించింది. ఆమె పేరు వేదవతి. వేదవతి ఆజన్మ బ్రహ్మచర్యం స్వీకరించి, చిన్నప్పట్నుంచే తపస్సు చేయడం ప్రారంభించింది. భగవంతుడ్ని భర్తగా పొందాలని ఆమె అనుకుంది. ఆమె అపూర్వ సౌందర్యవతి.

ఒకరోజు రావణుని చూపు ఆమెపై బడింది. అతనిలో దుర్బుద్ధి పుట్టింది. ఆమెను సమీపించాడు, వేదవతి తేజస్సుకు అతని కళ్ళు తిరిగి పోయాయి.

వేదవతి అతనిని– "ఒకనాడు ఒక పతివ్రతను తాకిన నేరానికి నువ్వు నాశనమవుతావు" అని శపించి మళ్ళీ ఆమె తపస్సులో లీనమైపోయింది.

వేదవతి తపస్సుకు మెచ్చి భగవంతుడు ప్రత్యక్షమయ్యాడు. ఏం కావాలో కోరుకోమన్నాడు. ఆమె తన కోరిక తెలియపరిచింది.

కొన్నాళ్ళు స్వర్గంలో లక్ష్మీదేవిగా వుండి భూలోకంలో నువ్వు అవతరిస్తావు. నన్ను పొందగలుగుతావు. అయితే విరహంలో మాత్రమే అది నీకు సాధ్యపడుతుంది– అని భగవంతుడు ఆమెకు వరమిస్తాడు.

ఈ విధంగా ఛాయాసీత జన్మించింది.

రావణుడు సీతను అపహరించేసరికి, అసలు సీత అగ్నిప్రవేశం చేస్తుంది.

రావణుడు ఛాయాసీతను అపహరిస్తాడు. అగ్నిపరీక్షలో ఛాయాసీత అదృశ్యమవుతుంది. తపస్సు చేస్తుంది. ఆమె ఘోరతపస్సుకు మెచ్చి శంకరుడు ప్రత్యక్షమవుతాడు. ఏమి వరం కావాలో కోరుకోమంటాడు. తపస్సమాధిలో మునిగి వుండడం, విరహంతో వేగిపోవడంవల్ల ఆమె తన మనస్సులోని వాక్యం పూర్తిగా చెప్పలేక భర్త... భర్త.... అని అయిదుసార్లు ఉచ్ఛరిస్తుంది. 'తథాస్తు' అంటూ శంకరుడు అదృశ్యమవుతాడు.

మొదటి జన్మలో వేదవతి, రెండవజన్మలో ఛాయాసీత, మూడవ జన్మలో ద్రౌపది అయింది.

ఆధ్యాత్మ రామాయణం, తులసీదాసు రామచరిత మానస్‌లలో సీత పునర్జన్మ గురించి కథ ఇది.

ఋషిప్రోక్తాలైన పౌరాణిక గాథల వెనుక నమ్మకాలు బలమైన ఆధారాలైతే, ఆధునిక మానవచరిత్రలో అరుదైన పునర్జన్మ వృత్తాంతాలు, ప్రపంచ శాస్త్రజ్ఞులకు పరిశోధనలకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

* * * * *

The after life has not been 'thought up, it is not a rational construction of a religious philosophy that has been, imposed on belivers, it has sprung from with in the hearts of masses, of men and women, a sort of consensus genium, inside out, a hope beyond and above the rational a longing for the warm sun of eternity.'

It is axiomatic. It is to the soul what oxygen is to the lungs.

* * * * *

దాదాపు నాలుగు వందల ముప్పై సంవత్సరాలకు పూర్వం హంపీ విజయనగరం.... రాజమందిరంలో విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు తీవ్ర ఆలోచనామగ్నుడై వున్నారు.

నిలువెత్తు భారీ విగ్రహం, ఆకర్ణాంత విశాల నేత్రాలు. ఆ నేత్రాలు శత్రురాజుల గుండెల్ని చీల్చడానికి సిద్ధంగా వాడి కరవాలాల్లా వున్నాయి.

అరుణ కషాయితమైన ఆ నేత్రాలవైపు మహారాజు ప్రతిస్పందన కోసం ప్రక్కనే నిల్చున్న మహామంత్రి రాజ్యాంగ యుద్ధతంత్రవేత్త అయిన అప్పాజీ ఎదురుచూస్తున్నాడు.

సంధ్యాసమయం నిశ్శబ్దంగా వుంది.

ఇటు వున్న తుంగభద్రా నది, అటు వున్న కృష్ణానది పైనుంచి చల్లనిగాలి వీస్తోంది.

అప్రయత్నంగా శ్రీకృష్ణదేవరాయల ఎడమచేతి వేళ్ళు మీసంవైపు కదిలాయి.

మీసాన్ని మెలిపెడుతూ, ఆయనొక నిర్ణయానికి వచ్చారు. ఆ నిర్ణయానికి అనువుగా, ఆయన గంభీరమైన కంఠంలోంచి మాటలు మృదంగధ్వనితో

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1156](http://kinige.com/kbook.php?id=1156)**

* * *

**Read other novels of Suryadevara Rammohana Rao @**

**[http://kinige.com/kbrowse.php?via=author&name=Suryadevara+Rammohana+Rao&id=409](http://kinige.com/kbrowse.php?via=author&name=Suryadevara+Rammohana+Rao&id=409)**